## జాతకం

వీరికి లలితకళలయందు ఆసక్తి అధికముగా నుండును. స్వీయ సంస్కృతియందు అపారమైన ప్రేమ ఉండును. తెలివితేటలు అధికముగా కలిగి యుందురు. ఏకాంత జీవనమునందు ఆసక్తి కలిగియున్న కారణముచే సామాన్యముగా ఇతరులతో కలవరు. ఎదుటివారు వీరిని పలుకరించవలసినదే కాని, ఎదుటివారిని వీరు పలుకరింపరు. సోమరితనము గూడ వీరియందుండును. కార్యములను సాధించుటయందు ఉత్సాహమును అధికముగా చూపరు. ఓర్మి అధికముగా నుండును. అదృష్టము కొరకు ఎదురు చూచుట వీరిలో నుండును. పొడవైన బలిష్ఠమైన శరీరము కలిగి గుండ్రని ముఖముతో చక్కని ముఖవర్చస్సు కలిగి యుందురు. గర్వము అధికముగా నున్నప్పటికిని ఎదుటి వారి కష్టనష్టములను గుర్తించి సంబంధమైన విషయములందు ఆసక్తి దైవభక్తి, వీరి అభిమాన విషయములై యుండును. వీరికి వేదాంత విషయములందు ఆసక్తి అధికముగా నుండును. విచిత్ర విద్యలయందు అభిలాష కలిగి యుందురు. పూవులు, సువాసనా ద్రవ్యములు కలిగి శృంగారభావనలను, అను భూతులకు ప్రాముఖ్యము నిత్తురు. వీరికి రక్తప్రసరణయందు లోపములుండును. పంటికి సంబంధించిన అనారోగ్యములు కలిగి యుందురు. మితిమీరిన శ్రమపడుట వీరి శరీర తత్త్వమునకు అనుకూలముగాదు. అంటువ్యాధులను పొందుటకు అనువైన శరీతత్త్వము కలిగి యున్నందున మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరింపవలెను. అజీర్ణ సంబంధమైన అనారోగ్యములకు అవకాశమున్నది. కంటికి అనారోగ్యావకాశమున్నది. చర్మవ్యాధులకు గూడా అవకాశము గలదు. వీరికి శుక్రుడు అనుకూల ఫలితములనిచ్చుచు యోగదాయకుడగును. కుజుడు గూడా శుభప్రదుడే. బుధుడు గూడ సామాన్య శుభప్రదుడు. గురు, చంద్రులు

# కుంభ రాశి లక్షణాలు

ప్రవర్తించెదరు. పరోపకారమునందు ఆసక్తి కలిగి యుందురు. ఉన్నతోద్యోగులతో కలసిమెలసి సంచరించుట వలన పలుకుబడి అధికముగా కలిగి యుందురు. వీరు వ్యసనములకు లోనుకాకుండా జాగ్రత్త పడవలసి యున్నది. స్వభావమును మార్చుకొనుట కష్టము, ధన వ్యయము అధికముగా నుండును.

వీరు కళత్రభావమును చెందిన సుఖము కొరకు అధికముగా పాటుపడుచుండినను కళత్రసంబంధమైన విచారమునకు లోనగుచుందురు. వీరి జీవిత భాగస్వామి గాని, స్నేహసంబంధములుగాని వారి కొరకు వీరు పాటు పడుటయేగాని, వారి ప్రేమ వీరియందు తక్కువగా నుండును. వీరికి అపవాదులు కలుగుటకు అవకాశమున్నది. అకారణమైన అవమానములరకు గురి యగుచుందురు. వీరికి జ్ఞాపకశక్తి అధికముగా నుండును. లక్ష్యమునందు ఏకాగ్రత కలిగియుందురు. కార్యసాధనా పాటవము కలిగి యుందురు. పట్టుదల అధికముగా కలిగియుండి ప్రతి విషయమును పూర్వాపర పరిశీలన చేసి కార్యారంగమున ప్రవేశింతురు. సూక్ష్మాన్వేషణ యందు నేర్పు అధికము. వీరియందు మంచితనము అంతరంగికముగనే యుండునుగాని, పైకి కనిపించనీయరు. మత దోషప్రదులు. వీరు పురోగమనాభిలాషులు. మానవ జాతి పురోగమనమును గూర్చిగాని, శాస్త్ర పురోగతిని గూర్చిగాని, సంఘ సంస్కారమునందుగాని, లలిత కళలు ఆధ్యాత్మిక చింతన అను విషయములందుగాని పురోగతికై మిక్కిలి పాడుపడెదరు. నవీనతయందు ఆసక్తి అధికము. మనస్తత్వశాస్త్రము, యోగశాస్త్రము, విద్యుత్ శాఖ మొదలగు లోతైన విషయములందు వీరి మనస్సు ఆసక్తమగును. భౌతిక శాస్త్రములకు, ఆధ్యాత్మిక మార్గములకు సమన్వయమును ఏర్పరచుటలో వీరి మనస్సు ప్రవర్తించును. స్వచ్ఛమైన ప్రేమ, మైత్రి అనువానియందు ఆసక్తి అధికముగా నుండును. ఋజుప్రవర్తనము త్రికరణశుద్ధి అనునవి వీరికి ముఖ్యములు. వీరి స్వభావము తీవ్రమై ఆలస్యాదులను సహించనిదై యుండును. సామాన్యముగా మృదుస్వభావము, దయ, వినయము, మధురకవు కలిగియుందురు. వీరు వాక్చాతుర్యముచే ఎదుటివారిని తమ మనస్సులోని భావములకు అనుగుణముగా మార్చగలరు. తమ విశ్వాసములను మాత్రము మార్చుకొనరు. విఘ్నములు ఎదురైనను ఆదర్శములను సాధింతురు.

వీరు ఉత్సాహముగా కాలమును గడిపెదరు. సన్మానములు, సంపద ఇష్టమేగాని వానికొరకు ప్రాకులాడరు. శ్రమకు తగిన సపద గౌరవము లభింపదు. ధన విషయమున ఆలస్యములు, విఘ్నములు ఎదురగుచుండును. వృత్తి సంబంధమైన దూరప్రయాణములు సంభవించును. సోదరులతో కలసి ఏ కార్యము నిర్వహించినను నష్టపోవుదురు. రెండు వృత్తులలో ధనార్జనకు అవకాశము గలదు. ప్రమాదావకాశములుండుటచే జాగ్రత్త అవసరము. చిన్నపనికి గూడ ఎక్కువ ప్రయాణములు చేయవలసి వచ్చును. పితృసౌఖ్యము తక్కువ. జ్యేష్ఠ సంతతిలో కూడా వైరుధ్యముండును. జీవిత భాగస్వామికి లలిత కళల యందు ప్రావీణ్యముండును. దాంపత్యమున గౌరవం, ప్రతిష్ఠ అధికమగును, సౌఖ్యము తక్కువగను ఉండును. సంఘమున ఉన్నతులు, ఉత్తములు అగువారితో చనువు, స్నేహము, మిత్రులు అధికముగా నుండి అవసరమునకు ఆదుకొనుచుందురు. మిత్రుల వననే మేలు కలుగును. బంధువుల వలన మేలు కలుగదు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ...................................
పుట్టిన తేదీ : ...................................
పుట్టిన సమయం : ...................................
పుట్టిన ఊరు (మండలం) : ...................................
ప్రశ్న : ...................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## రాశిఫలం

**09-06-2013 నుండి 15-6-2013**



### మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

అధికారుల వలన భయం. చెడువార్తలు వినడం, అనారోగ్యం, కలహాలు, శత్రువులతో వివాదాలు ఏర్పడును. తండ్రి ఆరోగ్యం గురించి జాగ్రత్త వహించాలి. భూమికి సంబంధించిన వివాదాలు ఏర్పడును.



### వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥ (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. ప్రేమికుల మధ్య విభేదాలు వస్తాయి. నిశ్చయమైన వివాహాలు వాయిదా పడతాయి. స్త్రీలను గర్భసంబంధ వ్యాధులు పీడిస్తాయి. ప్రభుత్వ అధికారులతో, భార్యతో విభేదాలు. చెడ్డవారితో సహవాసం. వ్యసనాలపై ఆసక్తి ఏర్పడును.



### మిథునం: మృగశిర 3, 4 పా॥ ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా॥ (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

స్త్రీలు అనారోగ్యంతో బాధపడాల్సివుంటుంది. క్రిమినల్ లాయర్లకు, డాక్టర్లకు చేతినిండా పనిదొరుకుతుంది. మనశ్శాంతి కొరకు ఆధ్యాత్మిక కేంద్రాలు సందర్శిస్తారు. గుప్తదానాలు చేస్తారు. దైవభక్తి, గురువులపై గౌరవం పెరుగుతుంది.



### కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి, ఆశ్లేష (హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)

ప్రేమ పేరుతో మోసపోయే అవకాశం ఉన్నది. ఇష్టమైన వస్తు ప్రాప్తి. సువర్ణ ఆభరణ లాభం. సినీ రంగంలో ఉన్నవారికి గుర్తింపు లభిస్తుంది. ఆధ్యాత్మిక విషయాల్లో ఆసక్తి పెరుగుతుంది. వాహనాలు జాగ్రత్తగా నడపాలి.



### సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥ (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

నూతన వ్యాపార ప్రారంభానికి కావలసిన ఏర్పాట్లు చేసుకుంటారు. బంధువులు, మిత్రుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. మనస్సుకు కష్టం కలుగుతుంది. ప్రేమ వ్యవహారాలకు అవరోధం ఏర్పడుతుంది. అకాల భోజనం, వ్యాపార, వ్యక్తిగత అవసరాలకు నూతన సిబ్బందిని నియమించుకుంటారు.



### కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥, (టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

శక్తికి మించిన కార్యక్రమాలు చేయవలసి వస్తుంది. స్థిరాస్తుల అభివృద్ధికి కృషిచేస్తారు. బంధుమిత్రులతో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. కుటుంబంలో అశాంతి వాతావరణం ఏర్పడుతుంది. సంతాన అభివృద్ధికోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



### తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥ (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

నూతన వ్యాపారాలు ప్రారంభించాలనే ఆలోచన ధనం సరిపోక వాయిదా పడతాయి. సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. లాభం ఆశించకుండా చేసే కార్యక్రమాలు కలిసివస్తాయి. వ్యక్తిగత పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.



### వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ఠ (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

అన్నదమ్ములకు ఆర్థికంగా సహాయం చేస్తారు. జీవిత భాగస్వామికి ఆదాయం పెరుగుతుంది. స్త్రీల నుండి సహాయం లభిస్తుంది. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. వివాహ ప్రయత్నాలు వాయిదా పడతాయి. చెడ్డవారి సహవాసం చేస్తారు.



### ధనుస్సు: మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥ (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

దూరప్రాంతాలలో ఉద్యోగం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. జీవిత భాగస్వామికి ఉద్యోగం లభిస్తుంది. తండ్రి ద్వారా ధనం లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగం కొరకు ప్రయత్నం చేసేవారి ఆశలు నెరవేరుతాయి.



### మకరం: ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా॥ (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

జాగ్రత్తగా వుండండి. ఇతరుల గొడవలలో తలదూర్చవద్దు. తండ్రి ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోండి. మీ సంతానంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. వృత్తిలో అభివృద్ధి, గౌరవం కలుగును. అనారోగ్య సమస్యల నుండి బయటపడతారు.



### కుంభం: ధనిష్ఠ 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥ (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

ఆర్థిక వ్యవహారాలు లాభసాటిగా సాగుతాయి. రాజకీయ పారిశ్రామిక రంగాల్లో ఉన్నవారికి అన్ని విధాలా ప్రోత్సాహకరంగా వుంటుంది. విద్యారంగంలో ఉన్నవారికి గౌరవం పెరుగుతుంది. పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.



### మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి (దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

ఆకస్మిక ధనలాభం, పరిశోధన చేసేవారికి, కవులకు గుర్తింపు లభిస్తుంది. ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో మార్పులకు అవకాశం ఉన్నది. క్రయవిక్రయాల్లో అనుకున్న లాభం వస్తుంది. బంధుమిత్రుల నుండి శుభవార్తలు వింటారు.